# విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

**రాష్ట్ర విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్**

మరిపెడ, డిసెంబర్ 16 : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉపాధ్యాయులు మెరుగైన విద్య అందించాలని రాష్ట్ర విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్ సూచించారు. శనివారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడారు. పది పరీక్షల్లో పది జీపీఏ సాధించేందుకు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పూల్‌సింగ్, హెచ్‌ఎం భాస్కర్, నరహరి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.


ఎల్లంపేటలో మాట్లాడుతున్న విద్యాశాఖ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్



విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ నాగవాణి

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

తొర్రూరు, డిసెంబర్ 16 : విద్యార్థునులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు ఎస్సై అరుణ, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ నాగవాణి తెలిపారు. మండలంలోని చెర్లపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు పోక్సో చట్టం, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098పై పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మహంకాళి బుచ్చయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థునులు సామాజిక మాధ్యమాల ద్వారా చెడు ప్రభావం చూపుతున్నాయని, వాటిని సరైన దిశగా ఉపయోగించుకుని మహిళా సాధికారత దిశగా అడుగులు వేయాలన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని తెలిపారు. విద్యార్థునులు తమ చుట్టుపక్కల ఏ సమస్యలున్నా 1098కు ఫోన్ చేసి, తెలపాలని, బాల్యవివాహాలను, గృహహింస లాంటివి అడ్డుకోవాలని, ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు లింగ బేధం లేకుండా చక్కగా చదువుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ మెంబర్ వీరన్న, ఉపాధ్యాయ బృందం స్టూడెంట్ ఫ్రెండ్లీ టీచర్ సబియాభాను, యాకూబ్ అలీ, జయపాల్‌రెడ్డి, రవీందర్‌కుమార్, మల్లేశం, శ్రీనివాస్, నర్మద పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల హర్షం


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

చిన్నగూడూరు, డిసెంబర్ 16 : డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌ను ప్రభుత్వ విప్‌గా ప్రకటించడంపై మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం పటాకులు పేల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వల్లూరి కృష్ణారెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు సబ్బండ వర్గాలకు ఎంతో మేలు కలిగిస్తాయన్నారు. కాంగ్రెస్‌ను ఆదరించి రామచంద్రునాయక్‌కు భారీ మెజార్టీ అందించిన నియోజకవర్గ ప్రజలు మేలు ఎన్నటికీ మరువలేమన్నారు. మండలాధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వీరన్న, నాయకులు ఆదాం, అనిల్, నగేశ్, శ్రీను, ముస్తాఫా, జీవన్, వెంకన్న, బాసిత్ ఉన్నారు.

## నేడు ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు

మరిపెడ, డిసెంబర్ 16 : ధనుర్మాసం పురస్కరించుకుని ఆదివారం ఉదయం నుంచి సామూహిక తిరుప్పావై ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మరిపెడ సీతారామాంజనేయ ఆలయ అర్చకుడు తిరుమల వెంకట శ్రీమన్నారాయణ చార్యులు శనివారం తెలిపారు. పట్టణ కేంద్రంలోని రామాలయంలో ఉదయం 5 గంటల నుంచి తిరుప్పావై ప్రవచనాలు, గోదాదేవి పల్లకీ సేవ, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

## దత్తత పేరుతో పిల్లలను విక్రయించడం చట్టరీత్యా నేరం

కురవి, డిసెంబర్ 16: దత్తత పేరుతో పిల్లలను కొనడం, అమ్మడం చట్టరీత్యా నేరమని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో దత్తత అనే విషయంపై అవగాహన ఏర్పాటు చేసి, కర పత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలికలను అమ్మడం గానీ, కొనడం గానీ, చేస్తే ఐదేళ్ల వరకు కఠిన శిక్ష పడుతుందన్నారు. తహసీల్దార్ సునీల్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ గోపి, రవికుమార్, పూర్ణ చందర్ హెచ్‌ఎం వాహిద్, పొలంపల్లి సర్పంచ్ భిక్షం, మల్సూర్ పాల్గొన్నారు.


కర పత్రాలు ఆవిష్కరిస్తున్న చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు

# నెల్లికుదురు బస్టాండ్‌లో అధ్వానంగా మరుగుదొడ్లు

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు

నెల్లికుదురు, డిసెంబర్ 16: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్‌స్టాండ్‌లో బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన మరుగుదొడ్లు పూర్తిగా శిథిలావ్యవస్థకు చేరుకుని, అధ్వానంగా మారాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంను ఆనుకొని పోలీస్‌స్టేషన్ ఎదుట తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్‌స్టేషన్‌ను నిర్మించింది. లక్షల నిధులు వెచ్చించి నిర్మించినప్పటికీ బస్‌స్టేషన్ కొన్ని అనివార్య కారణాలు, కోర్టు కేసులతో కొన్నేండ్లుగా ప్రారంభానికి నోచుకోలేదు. అప్పటికే బస్‌స్టేషన్ నిర్మించి ప్రారంభానికి నోచుకోకపోవడంతో మరుగుదొడ్లు పూర్తిగా శిథిలావ్యవస్థకు చేరుకున్నాయి. ప్రయాణికుల కష్టాలు చూసి అప్పటి నాయకులు సంబంధిత బస్‌స్టేషన్‌ను వినియోగంలోకి తీసుకొచ్చారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలు, గిరిజన తండాల నుంచి ప్రజలు నిత్యావసర పనులపై వరంగల్, హైదరాబాద్, మహబూబాబాద్, తొర్రూరు తదితర పట్టణాలకు వెళ్లే ప్రయాణికులతో బస్‌స్టేషన్ నిత్యం రద్దీగా ఉంటుంది. చాలా మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల కోసం వేచి చూస్తుంటారు. ఈ క్రమంలో ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన మరుగుదొడ్లు పూర్తిగా శిథిలావ్యవస్థకు చేరుకోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరుగుదొడ్లకు మరమ్మతులు చేసి, వినియోగంలోకి తీసుకొచ్చి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలని స్థానిక ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.


శిథిలావస్థలో మరుగుదొడ్లు


శిథిలావస్థలో మూత్రశాల


ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్న లైన్ మెన్

## కాలిన ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు

నర్సింహులపేట, డిసెంబర్ 16 : ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి వారమైంది. మరమ్మతులు చేయాలని రైతులు నిరసన చేయడంతో 'నమస్తే తెలంగాణ' మినీలో కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్ అనే శీరిక శనివారం రావడంతో స్పందించిన ట్రాన్స్ కో ఏడీ లోకేనాథ్‌రెడ్డి కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ తొలగించి నూతన ట్రాన్స్‌పార్మర్‌ను ఏర్పాటు చేశారు. టాన్స్‌పార్మర్‌ను ఏర్పాటు చేసినందుకు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఆర్ పాండు, లైన్ మేన్ మంగిలాల్, సిబ్బంది ఉన్నారు.

## నేడు స్నేహ పూర్వక క్రికెట్ మ్యాచ్

గార్ల, డిసెంబర్ 16 : మర్రిగూడెం వేట వేంకటేశ్వర స్వామి ఆలయ క్రీడా మైదానంలో ఈ నెల 17న గార్ల, బయ్యారం పోలీసు శాఖ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో స్నేహ పూర్వక క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు ఎస్సై వెంకన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడా పోటీ అనంతరం క్రీడాకారులకు భోజనం ఉంటుందని తెలిపారు.

## సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలి


కార్పొరేటర్ నరేంద్రకుమార్ దంపతులను సన్మానిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులు

కాశీబుగ్గ, డిసెంబర్16: సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ ముందుండి పలువురికి ఆదర్శంగా నిలవాలని 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ అన్నారు. శనివారం ఓసిటిరోడ్డులో గల శ్రీ సీతారామాంజనేయ అయ్యప్పస్వామి ఆలయంలో నిర్వహించే అయ్యప్ప పడి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే కార్పొరేటర్ గుండేటి నరేందర్ దుర్గాదేవి దంపతులు, వారి అల్లుడు, కుతురు ఎన్ఆర్ఐ నవీన, వంశీ దంపతులు ప్రత్యేక పూజలు చేసి, అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అలాగే దాతల సహకారంతో ఆలయ ప్రాంగణంలో నిత్యాన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం గుండేటి నరేంద్రకుమార్, దుర్గాదేవి దంపతులను ఘనంగా సన్మానించారు. కూచన ఏకాంబ్రం, తోట బాలరాజు, కురాకుల శేఖర్, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## దుప్పట్ల పంపిణీ

కొత్తగూడ, డిసెంబర్ 16: క్రిస్మస్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీనగర్‌లో కొత్తగూడ పాస్టర్ జాటోత్ రవి ఇమ్మానుయేల్ చర్చిలో ఆవరణలో దాతలు సత్యప్రియ, హెబేలు సహకారంతో వంద మందికి పేదలలకు 5 కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, ఒక దుప్పటి చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ శాస్త్రీ, స్వరూప, రాణి, సుధాకర్, ప్రశాంత్, అనిల్, యాకయ్య, రాములు పాల్గొన్నారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న పాస్టర్ రవి ఇమ్మానుయేల్

## దేశంలో కాంగ్రెస్‌కు నూకలు చెల్లాయి: బీజేపీ


సమావేశంలో మాట్లాడుతున్న మురళీధర్‌రావు

కరీమాబాద్, డిసెంబర్ 16: దేశంలో కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లాయని, దేశవ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్‌పై నమ్మకం కోల్పోయారని బీజేపీ జాతీయ నాయకుడు మురళీధర్‌రావు అన్నారు. శనివారం ఉర్సు బైపాస్ రోడ్డులోని ఓ కల్యాణ మండపంలో నియోజకవర్గ నాయకుడు కుసుమ సతీశ్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. దేశంలో త్వరలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అధిక సీట్లు గెలుచుకుంటుందని మురళీధర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వర్‌రావు, మార్తినేని ధర్మారావు, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, డాక్టర్ కాళీప్రసాద్, కుసుమ సతీశ్, వంగాల సమ్మిరెడ్డి, సముద్రాల పరమేశ్వర్, ఎద్ద అశోక్‌రెడ్డి, సాంబరాజు చందర్, చాడ శ్రీనివాస రెడ్డి, మంద ఎల్లయ్య పాల్గొన్నారు.